# విపశ్యన రిసెర్చి ఇన్స్టిట్యూట్ వారి తెలుగు పుస్తక ప్రచురణలు –
## వాటి గురించిన ఉపోద్ఘాతం

**1. నిర్మల ధర్మధార : పేజీలు : 28; మూల్యం : రూ॥ 20/-**

శ్రీ సత్యనారాయణ గోయెంకా గారు హైద్రాబాద్‌లో 1993 జూలై 22 నుండి 24 వరకు ఇంగ్లీషులో ప్రసంగించారు. వాటిని **Gracious Flow of Dhamma** అన్న శీర్షికతో ఒక పుస్తకం ప్రచురించడం జరిగింది. దాని తెలుగు అనువాదమే ఈ పుస్తకం **'నిర్మల ధర్మ ధార'** లో కూర్చబడిన మూడు ప్రవచనాలు. 'విపశ్యన శాంతి సుఖసంతోషాలతో నిండిన పరిశుద్ధమైన ధార్మిక జీవితాన్ని ఎలా ప్రసాదిస్తుందో; నిజమైన ధర్మం అంటే ఏమిటో'..... ఈ పుస్తకంలో శ్రీ గోయెంకాగారు వివరించారు. సాంఘిక దురభిమానాలు, మత విద్వేషాలు పెరిగి అనేకులను కష్టనష్టాల పాలుచేస్తున్న యీ తరుణంలో **'విపశ్యన ధ్యానాభ్యాసం'** ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**2. విపశ్యన ధ్యానం (ప్రవచనాల సంగ్రహం) : పేజీలు : 110; మూల్యం : రూ॥ 40/-**

పది రోజుల విపశ్యన శిబిరాలలో **విశ్వ విపశ్యనాచార్య శ్రీ సత్యనారాయణ గోయెంకా** గారి ప్రవచనాలు, తెలుగు సాధకుల సౌలభ్యంకొరకు తెలుగులోకి అనువదించబడిన ప్రవచనాల సంగ్రహం.

**3. జీవనకళ : పేజీలు : 16; మూల్యం : రూ॥ 8/-**

విపశ్యన ప్రధానాచార్యులు శ్రీ గోయెంకాగారు స్విట్జర్లాండ్‌లో చేసిన ప్రసంగం ఆధారంగా ఈ పుస్తకం కూర్చబడినది. ఇందులో.....విపశ్యన ధ్యాన పరిచయం, శిబిర నియమావళి విశదీకరించబడినది.

**4. మార్గదర్శిని : పేజీలు : 28; మూల్యం : రూ॥ 5/-**

పూజ్య గురూజీ రచించిన హిందీ పుస్తకం 'పథ్ ప్రదర్శిక' కు తెలుగు అనువాదం. ఈ చిరు పుస్తకంలో విపశ్యనా ధ్యాన సాధనావిధానం, ప్రతిదినం అభ్యాసం చేయు విధానం, నిత్యజీవితంలో సాధన ప్రయోజనాలు, సాధనలో గమనించవలసిన విషయాలు, సాధనలోని పరిచయ పదాలు క్రోడీకరింపబడినవి. తర్వాత పూజ్యులు **శ్రీ సయాజీ ఊ బా ఖిన్** గారు రచించిన **Essentials of Buddha Dhamma** అనువాదం అనుబంధంగా చేర్చబడింది.

**5. ధమ్మగీత : పేజీలు : 100; మూల్యం : రూ॥ 20/-**

విపశ్యన శిబిరాలలో.... పాలీభాషలోని ఈ సుత్తాలను ప్రాత:కాల సమయంలో గురూజీ పాలీభాషలో హృద్యంగా పఠిస్తారు. ఇవే 'సుత్తా'లను తాత్పర్యసహితంగా తెలుగులోకి అనువదించి ప్రచురింపబడింది. సాధనలో గంభీర వాతావరణం నెలకొనేందుకు తెలుగు సాధకులకు యీ ప్రచురణ ఎంతగానో దోహదకారి అవుతుంది.

**6 & 7. తిపిటకంలో సమ్యక్ సంబుద్ధుడు : 1వ భాగం పేజీలు : 274, మూల్యం : రూ॥ 120/-; 2వ భాగం పేజీలు : 315; మూల్యం : రూ॥ 120/-**

పరమ పూజ్యులు, శ్రీ సత్యనారాయణ గోయెంకా గారు తిపిటక గ్రంథాలకు భూమికగా సమ్యక్ సంబుద్ధుడు, సద్ధర్మం, ఆర్యసంఘాల యథార్థ స్వరూపాన్ని ప్రస్తుతీకరించుటకు 'తిపిటకమే సమ్యక్ సంబుద్ధో' అనే హిందీ గ్రంథాన్ని రెండు భాగాలుగా ప్రచురించారు. వీటి తెలుగు అనువాదమే **'తిపిటకంలో సమ్యక్ సంబుద్ధుడు'.**

**8. మహా సతిపట్ఠాన సుత్తం :** పేజీలు : 110; మూల్యం : రూ॥ 25/-

మహా సతిపట్ఠాన సుత్తం తెలుగు లిపిలో తాత్పర్య సహితంగా ప్రచురించబడింది. సతిపట్ఠాన సాధనా శిబిరాలల్లో తెలుగు పాఠకుల అవగాహనకు ఎంతో దోహదపడుతుంది.

**9. వ్యక్తిత్వం - విపశ్యన విశ్వవ్యాప్తి :** పేజీలు : 120; మూల్యం : రూ॥ 35/-

విపశ్యనాచార్యులు శ్రీ సత్యనారాయణ గోయెంకా గారి అసాధారణ వ్యక్తిత్వం, వారిచే నిర్వహింపబడిన అనూహ్య విపశ్యనా విస్తృత కార్యక్రమాలు శ్రీ బాలక్రిష్ణ గోయెంకాగారు యీ పుస్తకంలో పొందుపరచారు.

**10. సాధకుల ప్రశ్నలకు పూజ్య గురూజీ సమాధానాలు :** పేజీలు : 120; మూల్యం : రూ॥ 50/-

విపశ్యన సాధన శిబిరాలలో ఎదురయ్యే సమస్యలకు, సందేహాలకు గురూజీ యిచ్చిన సమాధానాలు యిందులో క్రోడీకరించబడ్డాయి. సాధకులకు ప్రేరణ కలిగించి, సాధనలో ప్రగతి సాధించడానికి ఈ జవాబులు ఎంతగానో తోడ్పడతాయి.

**11. లోకగురు బుద్ధుడు :** పేజీలు : 20; మూల్యం : రూ॥ 7/-

'బుద్ధుని బోధనలు కేవలం భిక్షువులకు మాత్రమే' - అన్న అపోహను తొలగించి 'ఇది సార్వజనీనం - అందరికీ ఉపయోగపడుతుంది' అని తెలుపబడింది. సమాజంలోని దురాచారాలు, జంతుబలులను ఖండిస్తూ, ఆర్య మానవ సమాజ నిర్మాణానికి శ్రేష్టమయిన మార్గం చూపాడు.

**12. మహా సతిపట్ఠాన సుత్తం - సతిపట్ఠాన ప్రవచనాలు :** పేజీలు : 290; మూల్యం : రూ॥ 50/-

మహా సతిపట్ఠాన సుత్తం గురించిన వివరణలను విపశ్యనాచార్యులు శ్రీ గోయెంకాగారు సతిపట్ఠాన శిబిరాలలో యిచ్చిన ఉపన్యాసాల తెలుగు అనువాదాలు ఈ పుస్తకంలో పొందుపరచబడ్డాయి.

**13. విపశ్యన ధ్యానసాధన :** పేజీలు : 28; మూల్యం : రూ॥ 10/-

పూజ్య గురూజీ శ్రీ సత్యనారాయణ గోయెంకాజీ ఖాట్మాండులో చేసిన ప్రవచన, విపశ్యన సాధన విధివిధానం యిందులో క్లుప్తంగా వివరించడమైనది.

**14. స్వీయముక్తి అన్యుల ముక్తికి ధర్మసేవ :** పేజీలు : 40; మూల్యం : రూ॥ 10/-

ధర్మమార్గంలో పరిపక్వం చెందడానికి సాధనతోపాటు ధర్మసేవలో పాలుపంచుకోవడం అవసరం. సాధకుల ప్రయోజనం కొరకై పూజ్య గురూజీ ధర్మసేవ నియమావళి-నిబంధనలు-ధర్మసేవ ప్రాముఖ్యత గురించి, ధర్మసేవ వల్ల ఒనగూరే లాభాలు గురించిన వివరాలు యీ పుస్తకంలో పొందుపరచబడ్డాయి.

**15. మంగళమయ గృహస్థ జీవితం :** పేజీలు : 120; మూల్యం : రూ॥ 55/-

'బుద్ధుని బోధనలు భిక్షువులకే ఉపకరిస్తాయి' - అన్న అపోహను తొలగించడానికి, విపశ్యనాచార్యులు శ్రీ గోయెంకాజీ 'తిపిటకం'లోని సుత్తాలను సంకలనం చేసి గృహస్థుల కొరకు హిందీలో ప్రచురించారు. దీని తెలుగు అనువాదం *'మంగళమయ గృహస్థ జీవితం'* - ధర్మనియమానుసారం తమ జీవితాలను మలచుకొని సుఖమయి, మంగళమయ జీవితం గడుపుటకు ఈ పుస్తకం గృహస్థులకు ఎంతో ప్రేరణనిస్తుంది.

**16. ధర్మరత్నాల స్వర్ణహారం : పేజీలు : 80; మూల్యం : రూ।। 40/-**

పూజ్యశ్రీ సత్యనారాయణ గోయెంకాజీ పదిరోజుల విపశ్యన ధ్యానశిక్షణా శిబిరాలలో పఠించిన పాలీ మరియు హిందీ భాషలలోని ధర్మచరణములు గీతాల సంగ్రహమునకు తెలుగు అనువాదం. తెలుగు సాధకుల అవగాహనకు ఎంతగానో తోడ్పడి, నిబద్ధతతో సమగ్రంగా సాధనలో పాల్గొనేందుకు ఎంతగానో దోహదకారకమవుతుందీ పుస్తకం.

**17. ఆనందమయ జీవనకళ....! : పేజీలు : 204; మూల్యం : రూ।। 70/-**

ఈ పుస్తకం విపశ్యన ధ్యాన సాధకులకు, సాధనా విధానాన్ని గురించి లోతైన అవగాహనను పెపొందింపజేసే పాఠ్యపుస్తకంలాంటిది. ఈ పుస్తకం విపశ్యన సాధకులకే కాక ఇతరులను కూడా సాధనకు ప్రేరణ కలిగిస్తుంది.

**18. విపశ్యన ధ్యానం (శీలము-సమాధి-ప్రజ్ఞ)....! : పేజీలు : 28; మూల్యం : రూ।। 10/-**

ఒక వ్యక్తి శరీరం ద్వారా, వాణి ద్వారా దుష్కర్మలకు దూరంగా ఉంటూ శీలవంతుడుగా ఎలా ఉండాలి...? శీల సదాచారాలను స్థిరంగా కాపాడుకునేందుకు మనస్సును వశంలో ఉంచుకోవడం ఎలా నేర్చుకోవాలి....? మనోవికారాలను తన ప్రజ్ఞద్వారా పరిపూర్ణంగా ఎలా శమింప చేసుకోవాలి.....? అన్న విషయాలు యిందులో పొందుపరచబడ్డాయి.

**17. పవిత్రప్రేరణ మేల్కొనుగాక....! : పేజీలు : 250; మూల్యం : రూ।। 70/-**

శ్రీ గోయెంకాగారి విశిష్టమైన, నిర్దిష్టమైన దృక్కోణం నుండి కూర్చబడిన వ్యాసాల సంకలనం ‘జాగో మంగళ ప్రేరణ’ అనే హిందీ పుస్తకం అనువాదమే ఈ **‘పవిత్రప్రేరణ మేల్కొనుగాక...!’** బుద్ధుని కాలంలో జరిగిన కొన్ని ప్రేరణాత్మక సంఘటనలు యీ వ్యాసాలలో ప్రకాశింపబడినవి. ఆధ్యాత్మిక ప్రేమికులందరికి యీ పుస్తకం ఎంతో ప్రేరణ కలిగిస్తుంది.



